క్లుప్తంగా

నేడు కారుమంచిలో ఉచిత వైద్య శిబిరం

టంగుటూరు: బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు తండ్రి మాలకొండయ్య, కోటమ్మ జ్ఞాపకార్థం మండలంలోని కారుమంచి గ్రామంలో వరికూటి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. వైద్య శిబిరాన్ని మంత్రి, కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కారుమంచి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి


హెచ్‌ఎంపాడు బస్టాండ్ సెంటర్‌లో గ్రామస్తుతో మాట్లాడుతున్న డీఎస్పీ రామరాజు

హనుమంతునిపాడు: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని డీఎస్పీ రామరాజు అన్నారు. ఆదివారం రాత్రి హనుమంతునిపాడు బస్టాండ్ సెంటర్‌లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎటువంటి ఘర్షణలకు తావు ఇవ్వదన్నారు. ఎన్నికల సమయంలో కేసుల నమోదైతే వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయని హెచ్చరించారు. ఒక సారి ఎఫ్ఐఆర్ నమోదైతే ఇక ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికవ్వలేరన్నారు. ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరావు, ఎస్సై కె.శివనాగరాజు, సీఆర్‌పీఎఫ్ పోలీసులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జీవీఆర్ ఆక్వాలో 53 మంది రక్తదానం


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ వెన్నెల

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని జీవీఆర్ ఆక్వా కంపెనీలో ఆదివారం సంస్థ అధినేత గ్రంధి వెంకటేశ్వరరావు 84వ జయంతిని పురస్కరించుకుని సంస్థ ఎండీ గ్రంధి చల్లారావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 53 మంది కంపెనీ సిబ్బంది రక్తదానం చేసినట్లు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. తమ కంపెనీ సిబ్బంది సేవా కార్యక్రమాల్లో ముందుంటారని హెచ్‌ఆర్ మేనేజర్ ఎ.బాబూరావు పేర్కొన్నారు. ముందుగా వెంకటేశ్వరరావు చిత్రపటానికి కంపెనీ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఒంగోలు జీజీహెచ్ వైద్యులు డాక్టర్ వెన్నెల, సిబ్బంది పర్యవేక్షించారు. డాక్టర్ బ్రహ్మయ్య, శంకర్, చెల్లదొరై, బాలాజీ, కె.సుబ్బారావు, కుర్రం సుబ్బారావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, మహా నివేదన


గోపూజ నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న చైర్మన్, ఈఓ, భక్తులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన అర్చకులు మంకాల సత్యనారాయణ, శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి పంచామృతాభిషేకం, విశిష్ట పూజలు చేశారు. గోవుకు శాస్త్రోక్తంగా అర్చకులు గోపూజ నిర్వహించి అనంతరం భజంత్రీల మేళతాళాలనడుమ మహా నైవేద్యంతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, శ్రీరాం శ్రీనివాసులు, డోలా శేషాద్రి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

జరుగుమల్లి: ప్రసిద్ధిగాంచిన కామేపల్లి పోలేరమ్మ ఆలయంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీధర శ్రీనివాస శర్మ అభిషేకాల అనంతరం పోలేరమ్మ మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఈఓ రావెళ్ల శివశంకర్ ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైఎస్సార్ సీపీకి మళ్లీ పట్టం కట్టండి


ఆనికాలపల్లె పంచాయతీలో ప్రచారం నిర్వహిస్తున్న ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, నాయకులు


కనిగిరిలో ఇంటింటి ప్రచారంలో దద్దాల మంజు భార్గవి, చైర్మన్ గఫార్, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ
- ఉప్పలపాడు, ఆనికాలపల్లె, నల్లమడుగులలో ఇంటింటా ప్రచారం

సీఎస్‌పురం(పామూరు): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసి అండగా నిలిచిన వైఎస్సార్ సీపీకి మరోమారు పట్టం కట్టి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని కనిగిరి నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు, ఆనికాలపల్లి, నల్లమడుగుల గ్రామ పంచాయతీల్లో ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా కులం, మతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకే చేర్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అండగా నిలవడంతో పాటు ప్రతి పథకాన్ని మహిళలకు అందించారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించాలని దద్దాల కోరారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, గుంటక తిరుపతిరెడ్డి, ఎం కస్తూరిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, కోఆప్షన్ సభ్యుడు పఠాన్ మహబు, బసివి చంద్రశేఖర్, పులి రామచంద్రారెడ్డి, ఏయంసీ కత్తులపల్లి రమణారెడ్డి, పులి మాల్యాద్రిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రాధాకృష్ణారెడ్డి, వై.ప్రవీణ్‌కుమార్, సూరిపోగు ఆంథోని, ఎం భానుతేజ, తోటా అశోక్, ఖాజా, పులి రామిరెడ్డి, వాడా లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీ, సర్పంచ్‌లు పలవురు నాయకులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందాం అని పార్టీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని పదో వార్డులో కౌన్సిలర్ దాసరి పద్మ ఆధ్వర్యంలో ఇంటింటికి వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే నన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ హయాంలోనే అన్ని వర్గాల సంక్షేమం జరిగిందన్నారు. ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, చింతం శ్రీనివాసుల యాదవ్, సయ్యద్ రిజ్వానా ఖాలక్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు డాక్టర్ పెరుగు మురళీ, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కంటు గురవయ్య, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, ఎస్‌కే ఖాజా, న్యాయవాది ఎస్‌కే సుమైర్, దాసరి మురళీ, కౌన్సిలర్లు ఇతర నేతలు పాల్గొన్నారు.


పామూరులో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: రాష్ట్రంలో పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎంగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డే ఉండాలని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్ అన్నారు. మండల కేంద్రమైన పామూరు భగత్‌సింగ్‌వీధితో పాటు పలు ప్రాంతాల్లో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్.చాంద్‌బాషా ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కో ఆప్షన్ నాయబ్‌రసూల్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, అంబటి కొండారెడ్డి, షేక్.గయాజ్, ఇర్రి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ యాటా రాఘవేంద్ర, డాక్టర్ షేక్.నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.


ముస్లింల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బుర్రా

మైనార్టీలకు సముచిత స్థానం

కందుకూరు: ముస్లిం మైనార్టీలను తమ ఆత్మీయ బంధువులుగా భావించి వారికి అన్ని విధాలా మేలు చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. స్థానిక యర్రగుంటపాలెం, పోతురాజుమిట్ట ముస్లింలతో ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ముస్లిం యువకులు, మహిళలు పెద్ద ఎత్తున బుర్రాకు స్వాగతం పలికారు. అనంతరం బుర్రా మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలకు మేలు చేసిన తండ్రీ కొడుకులు దివంగత నేత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డిలు మాత్రమేనన్నారు. రాజశేఖర్‌రెడ్డి 4శాతం రిజర్వేషన్‌లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ముస్లింల ఎదుగుదలకు కృషి చేస్తే, జగన్‌మోహన్‌రెడ్డి వారికి అనేక పదవులు కట్టబెట్టి పరిపాలనలో భాగస్వాములను చేశారని గుర్తు చేశారు. అలాగే సంక్షేమ పథకాల పెద్ద ఎత్తున సాయం అందించారని, షాదీ తోఫా వంటి పథకంతో ముస్లిం పేద యువతులకు వివాహాలకు ఆర్థికసాయం అందించారని చెప్పారు. ఇంత మేలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి ముస్లింలంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీగా విజయసాయిరెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, మాజీ కౌన్సిలర్ కరిమూన్, ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

భారీగా తరలివచ్చి మద్దతు..

నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన నాయకులు ఆదివారం స్థానిక కార్యాలయంలో కలిసి తమ మద్దతు తెలియజేశారు. వీరిలో గుడ్లూరు మొగుళ్లూరు గ్రామానికి చెందిన 50 కుటుంబాలు, సీతారామపురం, అమ్మవారిపాలెం నాయకులు, వలేటివారిపాలెం మండలం చుండి, కొండసముద్రం, కందుకూరు మండలం పందలపాడు, ఉలవపాడు మండలం రామాయపట్నం, ఉలవపాడు యూత్, లింగసముద్రం తదితర గ్రామాలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి బుర్రాకు మద్దతు తెలిపారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా తామంతా నడుచుకుంటామని, వచ్చే ఎన్నికల్లో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ క్యాడర్ మొత్తం కలిసి కట్టుగా పనిచేసి పార్టీ విజయం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం పార్టీ సోషల్ మీడియా విభాగంతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు..


బుర్రాను కలిసి వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ న్యాయవాదులు

లీగల్ సెల్ సభ్యుల ప్రత్యేక భేటీ

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ న్యాయవాదులు బుర్రాతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల ప్రజలను కలుపుకుని పోవాలని, ప్రతి నాయకుడు పార్టీ కోసం పనిచేసే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా న్యాయవాదులు బుర్రాకు సూచించారు. బుర్రా మాట్లాడుతూ మేధావులైన న్యాయవాదుల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పాటిస్తానని, నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. శాంతి, భద్రతల పరిరక్షణ న్యాయవాదులు తనకు సహకరించాలని, పార్టీకి అవసరమైన న్యాయ సలహాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు గౌడపేరు కోటేశ్వరరావు, పెన్నా క్రిష్టయ్య, లింగాబత్తిన బ్రహ్మయ్య, సీహెచ్ నాగేంద్రశర్మ, బక్కమంతుల వెంకటేశ్వర్లు, కె.రాజశేఖర్‌రెడ్డి, డి.మాధవరావు, ఎన్ యలమందరావు, షేక్ జిలానీ, షేక్ యాసిన్, బాషా, సునీల్, జె వసంతలక్ష్మీ, ముప్పవరపు కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన


పి.నాగులవరంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణయాదవ్


టీడీపీ వారిని వైఎస్సార్ సీపీలో చేర్చుకుంటున్న ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల

వెలిగండ్ల: ప్రజా సంక్షేమమే పరమావధిగా జగనన్న పరిపాలన సాగిందని, ఇలాంటి పరిపాలన తిరిగి రాష్ట్రంలో కొనసాగాలంటే ప్రజలంతా జగనన్నకు బాసటగా నిలవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని పి.నాగులవరం పంచాయతీ గుమ్మళ్లకర్ర గ్రామంలో టీడీపీ నుంచి ఏడు కుటుంబాలకు చెందిన శెట్టి గోవింద, కోలా చిరంజీవి, జంగం చెన్నయ్య, దమ్ము చెన్నయ్య, శెట్టి వెంకటేశ్వర్లు, దమ్ము కిషోర్‌లు శనివారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుంటే సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు దమ్ము చెన్నకేశవులు, కటికల వెంకటరత్నం పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని పల్లగూరపల్లి పంచాయతీలో గొల్లపల్లి దేవసహాయం, చిట్టిబాబు ఆధ్వర్యంలో 21 కుటుంబాల వారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన కోటగిరి ప్రభాకర్, గొల్లపల్లి ప్రభుదాస్, నాగయ్య, వెంకటమ్మ, మార్తమ్మ, లుథియమ్మ, దేవసాయం, బాలరోజమ్మ, మహిమ, సాహితి, కీర్తి, చందు, పొజల్, చంటమ్మ, మరికొందరు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి పార్టీ గెలుపునకు పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పార్టీ అధ్యక్షుడు బి.వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, సీహెచ్ రాధాకృష్ణారెడ్డి, సర్పంచ్ మొనపాటి భానుతేజ, వెంకటసుబ్బయ్య, ప్రవీణ్‌కుమార్, పాలకొల్లు మల్లికార్జునరెడ్డి, ముత్యాల భారతీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి


సింగరాయకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

సింగరాయకొండ(మర్రిపూడి): ప్రాణాంతక అంటు వ్యాధి క్షయపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మదర్‌ల్యాండ్స్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ షేక్ సందానీబాషా సూచించారు. అంతర్జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సింగరాయకొండ మండల కేంద్రంలో ఆదివారం ప్రజలకు క్షయపై అవగాహన కల్పించారు. సోమరాజుపల్లి రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షయ బాధితులు సకాలంలో వైద్యం పొందకపోతే ప్రాణాలు కోల్పోతారని, ఇతరులు కూడా వ్యాధి బారిన పడతారని చెప్పారు. జి.రాంబాబు, దివ్య, నాగమణి, వెంకట్రావు, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి


టంగుటూరులో సాయుధ బలగాల కవాతులో సీఐ రంగనాథ్, ఎస్సై నాగేశ్వరరావు

టంగుటూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్ సూచించారు. మండలం లోని ఆలకూరపాడు, పుల్లారెడ్డిపాలెం, టంగుటూరు, జమ్ములపాలెం, కాకుటూరివారిపాలెం, జయవరం గ్రామాల్లో ఆదివారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై నాగేశ్వరరావు కవాతు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా, స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రజలు సహరించాలని కోరారు.ఏఎస్సై శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

అడుగడుగునా నీరాజనాలు

కందుకూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి ఇంటింటి ప్రచారానికి వెళ్లిన వైఎస్సార్ సీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్, ఆయన సతీమణి లక్ష్మి పట్టణంలోని ఆది ఆంధ్ర కాలనీ దళితులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున పూలు, డప్పులు, బాణా సంచాతో అడుగడుగునా నీరాజనం పలికారు. కాలనీ మొత్తం ఏకమై వైఎస్సార్ సీపీకి ఓటు వేస్తామంటే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన బుర్రా దంపతులు కాలనీలోని దళితుల సోదరుల నుంచి లభించిన ఆదరణ ఎప్పటికీ మరువలేమన్నారు. ఇది వైఎస్సార్ సీపీ పట్ల దళితులకు ఉన్న ఆదరణను తెలియజేస్తుందని, ముఖ్యమంత్రి పేదలకు కల్పించిన ఆర్థిక భరోసానే దీనికి కారణమన్నారు. నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అన్ని విధాలా న్యాయం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కందుకూరు ఎమ్మెల్యేగా తనని, ఎంపీగా విజయసాయిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జేసీఎస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిశోర్, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫి, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు రేణమాల అయ్యన్న, సచివాలయ కన్వీనర్లు రేణమాల మహేష్, బూత్ కన్వీనర్లు ఉచ్చులూరి రవీంద్ర, నాయకులు గౌడపేరు యేసు, విజయ్‌కుమార్, బాలకోటేష్, యం రమేష్, టి ఆదాం, యం కోటేశ్వరరావు, తలారి జక్రయ్య, గణేశం గంగిరెడ్డి, గంధం సన్నీ, కందుకూరి శ్రీనివాస దీక్షితులు, ఎన్ శ్రీనివాసరావు, పి.రమణయ్య, తలారి ప్రసన్నకుమారి, బిరుదుల సంధ్యారాణి, ఈశ్వరమ్మ, రేఖ ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


ఆది ఆంధ్ర కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా దంపతులు

భక్తులతో పోటెత్తిన పృథులాద్రి

- ఘనంగా లక్ష్మీనృసింహస్వామి గరుడోత్సవం
- నిర్మమహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

మర్రిపూడి: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో ఒకటైన పృథులగిరి లక్ష్మీ నృసింహస్వామి తిరుణాళ్ల ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులతో పృథులాద్రి పులకించింది. ఈ నెల 19 నుంచి 29 వరకు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అశేష భక్తసమూహంతో పృథులకొండ కిటకిటలాడింది. ప్రధాన అర్చకులు నారాయణం మారుతీచార్యులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. గరుడసేవ సందర్భంగా స్వామివారిని పల్లకి పై ఉంచి, మెట్లదారిన స్వామివారిని తీసుకువెళ్లి అన్ని సత్రాల సమీపంలో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆలయప్రాంగణంలో పొంగళ్లను నైవేద్యంగా సమర్పించుకున్నారు. మెట్లమార్గాన వేంచేసిన స్వాములవారి పాదాల వద్ద భక్తులు పూజలు చేశారు. వివిధ సామాజిక వర్గాలకు చెందిన సత్రాల్లో అన్నదానం చేశారు. రెడ్ల అన్నదాన సత్రంలో అత్యధికంగా 10 వేల మందికి అన్నదానం చేశారు. పలు స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో పులిహోర, పెరుగన్నం, తాగునీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. నిర్మమహేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతులకు వైభవంగా కళ్యాణం నిర్వహించారు. మహిళలు, దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. సంతాన ప్రాప్తి కోసం నూతన దంపతులు, సంతానలేమితో బాధపడుతున్న వారు స్వామి సన్నిధిలోని జమ్మి చెట్టుకు ఊయల కట్టడం ఆనవాయితీ. మళ్లీ తిరునాళ్ల నాటికి సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం. స్థానిక వైద్యాధికారి వీరబాబు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కొండపి సీఐ ఆధ్వర్యంలో మర్రిపూడి ఎస్ఐ శివబసవరాజు పోలీస్ బందోబస్తు నిర్వహించారు.


లక్ష్మీనృసింహస్వామి మూలవిరాట్

ఘనంగా గరుడోత్సవం

స్వాములవారి సన్నిధిలో గరుడోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలవల వెంకటనరసింహ బ్రదర్స్, కుమారులు ఉభయదాతలుగా వ్యవహరించారు. తిరునాళ్ల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ప్రధాన అర్చకులుగా నారాయణం తిరుమలాచార్యులు, నారాయణం మారుతీ చార్యులు, పరిచారికం పీవీ సాయికృష్ణాచార్యులు, పీ సాయి, ఎస్ శ్రీనివాసాచార్యులు వ్యవహరించారు.


స్వాములవారిని దర్శించుకునేందుకు క్యూలో వెళుతున్న భక్తులు


శివపార్వతులకు కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

సీఎస్‌పురం(పామూరు): ఎస్.పురం డీజీపేట రోడ్డులో నూతనంగా నిర్మించిన గంగామాత ఆలయంలో గంగామాత విగ్రహప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం రుత్వికుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా అర్చకులు గర్భాలయ పీఠ శక్తి ఆవాహనపూజ, యంత్రస్థాపన అనంతరం శ్రీ గంగామాత, పోతురాజు విగ్రహప్రతిష్ఠ, ఆలయ గోపుర కలశప్రతిష్ట గాంచారు. ప్రతిష్ఠలో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్, ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, కోఆప్షన్ మహబు, ముత్యాల భారతీనారాయణరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బి.రమణయ్య, బొట్లా చిరంజీవి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, భక్తులు పాల్గొన్నారు.


విశిష్ట అలంకరణలో గంగామాత విగ్రహమూర్తి

వధూవరులను ఆశీర్వదించిన మంత్రి


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

మర్రిపూడి: మండలంలోని తంగెళ్ల గ్రామంలో ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకుడు ఉక్కలం మాలకొండయ్య కుమారుడు కాశయ్య, వరలక్ష్మి వివాహానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ హాజరయ్యారు. నూతన వధూవరులను మంత్రి ఆశీర్వదించారు. ఆయన వెంట రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లెర్ల నర్సింహారెడ్డి, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు వాకా వెంకటరెడ్డి, మర్రిపూడి, చిమట సొసైటీ అధ్యక్షులు భోగసముద్రం విజయభాస్కర్‌రెడ్డి, మాకినేని సుధారాణి వెంకట్రావు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఎస్‌కే నాసర్‌వలి, యాళ్ల హనుమంతరావు, మాచేపల్లి హనుమంతరావు, గొబ్బూరి చెన్నంరాజు, వెంకటేశ్వరరాజు, రమణయ్య ఉన్నారు.